మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :104 | శుక్రవారం 14 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




# ఎడ్యుకేషన్ సిస్టం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుంది



తెలంగాణ శాసన మండలిలో విద్యా వ్యవస్థపై చర్చ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫీల్డ్ లో పరిస్థితిని పరిశీలించినప్పుడు బాధ కలుగుతోందని, ప్రస్తుత విద్యా విధానంలో మార్పు చేసి మెరుగుదల తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం తీవ్ర సమస్యగా మారింది. మా దగ్గర చిగురు మామిడి మండలం నవాబ్ పేట గ్రామంలో 50 మంది విద్యార్థులకు 10 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉన్నా విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు" అని పేర్కొన్నారు.



### అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

# సస్పెన్షన్

తెలంగాణ అసెంబ్లీ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ గురయ్యారు. ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేస్తూ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు. గురువారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ప్రసంగం చేశారు. ఆ ప్రసంగంపై దుమారం చెలరేగింది. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు జగదీష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. మధ్యాహ్నం వరకు ఇదే అంశంపై చర్చ జరిగింది. ఆ సమయంలో అసెంబ్లీ వాయిదా పడింది. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. స్పీకర్‌ను ఉద్దేశిస్తూ జగదీష్ రెడ్డి మాట్లాడిన వీడియోని వీక్షించారు.

## ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చాం.. ఈ సస్పెన్షన్ నన్ను భయపెట్టలేదు..

### ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదు' అన్నారు.

### అవసరమైతే స్పీకర్‌పై

# అవిశ్వాసం పెడతాం

### హరీష్ రావు


2 లో

స్పీకర్‌ను 'మీ' అని సంబోధించడం.. అవమానించడం ఎలా అవుతుంది? అని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అంటున్నారు. గురువారం అసెంబ్లీలో జరిగిన పరిణామాలు.. జగదీష్‌రెడ్డి అంశంపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను జగదీష్‌రెడ్డి అవమానించలేదు. సభ మీ ఒక్కరిది కాదు.. అందరిదీ అన్నారు. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధమేమీ కాదు. అదేం అన్‌పార్లమెంటరీ పదమూ కాదు. కాంగ్రెస్ పార్టీ డిఫెన్స్‌లో పడింది. స్పీకర్‌ను కలిసి రికార్డులు తీయాలని అడిగాం. పదిహేను నిమిషాలు ఎదురు చూసినా.. ఆయన వీడియో రికార్డులు చూపించలేదు. అసలు సభ ఎందుకు వాయిదా వేశారో కూడా తెలియదు. స్పీకర్ గనుక ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే.. అవిశ్వాసం పెట్టడానికైనా మేం సిద్ధం" అని హరీష్‌రావు అన్నారు.

## మంత్రి పదవి ఎప్పుడు వస్తుందనేది చెప్పలేను : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



# విమర్శల దాడి చేస్తుంటే..

### తట్టుకోలేక జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు : కేటీఆర్


2 లో

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్ధానాల భంగంపై విమర్శల దాడి చేస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేక బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని శాసనసభ నుంచి సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'పేరుకేమో ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం అంటున్నారు. మేం ప్రజాస్వామికంగా ఉన్నామని చెప్పి.. తెల్లారిస్తే పాడిందే పాటలా.. అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డులా.. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల దాకా అందరూ ఒకేమాట ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన అని చెబుతరు.

## వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా ప్రభుత్వం చర్యలు : మంత్రి లోకేశ్

2లో

# బీఆర్ఎస్, కేసీఆర్‌పై

## నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి..


2లో

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సింది తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కాదని, చర్చకు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఎన్నిక


2 లో

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని.. గురువారం రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు. ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికైన ఐదుగురు ఎమ్మెల్సీలకు సర్టిఫికెట్లు కూడా అందజేశారు. ముందునుంచే.. ఈ 5 స్థానాలు ఏకగ్రీవ ఎన్నికవుతాయని ముందు నుంచి తెలిసిందే. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గానూ.. ప్రధాన పార్టీల నుంచి ఒక్కో సీటుకు ఒక్కో నామినేషన్ వేయగా.. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు వేశారు. అయితే.. స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో వారి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో.. ప్రధాన పార్టీల అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నేటిమాట

"తప్పులు చేయడం తప్పు కాదు, కానీ వాటిని తిరిగి సరిదిద్దకపోవడం నిజమైన తప్పు.'



- నెల్సన్ మండేలా

# డీలిమిటేషన్ అంటే దక్షిణాది రాష్ట్రాలపై ప్రతికారమే

### వైఎస్ షర్మిల..

నియోజకవర్గాల పునర్విభజన పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రతికారం తీర్చుకోవాలని చూస్తోందంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ప్రభావం లేనందునే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు.


2లో

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి



తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ మేనరకు వినతి పత్రం అందజేశారు సీఎం రేవంత్. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు

2లో

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...

శుక్రవారం 14 మార్చి 2025

# అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్

తెలంగాణ అసెంబ్లీ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ గురయ్యారు. ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేస్తూ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు.

గురువారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ప్రసంగం చేశారు. ఆ ప్రసంగంపై దుమారం చెలరేగింది.

దీంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు జగదీష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. మధ్యాహ్నం వరకు ఇదే అంశంపై చర్చ జరిగింది. ఆ సమయంలో అసెంబ్లీ వాయిదా పడింది. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. స్పీకర్‌ను ఉద్దేశిస్తూ జగదీష్ రెడ్డి మాట్లాడిన వీడియోని వీక్షించారు.

తిరిగి మధ్యాహ్నం సభ ప్రారంభం కావడంతో జగదీష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు, మంత్రులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. ఏ తప్పు చేయకపోయినా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎథిక్స్ కమిటీకి సిఫార్స్‌లు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేశారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని అసెంబ్లీలో ప్రకటించారు. సస్పెండ్ అయిన సభ్యుడిని బయటకు పట్టాలని ఆదేశించారు.

స్పీకర్ గురించి జగదీష్ రెడ్డి ఏం మాట్లాడారంటే?

తొలుత జగదీష్ రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. "ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు" అని వ్యాఖ్యానించారు.

# విమర్శల దాడి చేస్తుంటే.. తట్టుకోలేక జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు : కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్ధానాల భంగంపై విమర్శల దాడి చేస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేక బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని శాసనసభ నుంచి సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'పేరుకేమో ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం అంటున్నారు.

మేం ప్రజాస్వామికంగా ఉన్నామని చెప్పి.. తెల్లారిస్తే పాడిందే పాటలా.. అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డులా.. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల దాకా అందరూ ఒకేమాట ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన అని చెబుతరు. కానీ, నిన్న గవర్నర్ ఉభయసభల నుంచి ఉద్దేశించి చేసిన ప్రసంగంపై, అందులోని డొల్లతనంపై, చెప్పిన పసలేని విషయాలు, పచ్చిఅబద్ధాలపై మా పార్టీ తరఫున శాసనసభలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్‌రెడ్డి మాట్లాడం మొదలుపెట్టి పది నిమిషాలు కాకముందే ఆరు నిమిషాల్లోపే ఉద్దేశపూర్వకంగా అటు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ, ఆయన ప్రసంగానికి అంతరాయం కలిగిస్తూ ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు' అన్నారు. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

'జగదీశ్‌రెడ్డి ఏమాత్రం సంయమనం కోల్పోకుండా.. రాష్ట్రంలో ఎండిపోతున్న పంటలు, రాష్ట్రంలో అధోగతి పాలైన వ్యవసాయం, రైతుల కష్టాలు, జరగని రుణమాఫీ, పడని రైతుబంధుపై ఎండగట్టారు. తన పద్ధతుల్లో చాలా స్పష్టంగా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరఫున ఓ హెచ్చరిక చేశారు. అమలుకాని ఆరు గ్యారంటీలు, ఇచ్చిన 420 హామీల వాగ్ధానాల భంగంపై విమర్శలతో దాడి చేస్తుంటే.. తట్టుకోలేని ప్రభుత్వం.. నీతిబాహ్యంగా, నిస్సిగ్గుగా ఇవాళ కేవలం అబద్ధాలపై ఆధారపడే బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్‌రెడ్డిని అనని మాటను అన్నట్లుగా చిత్రీకరించి సస్పెండ్ చేసే ప్రయత్నం చేశారు.

జగదీశ్‌రెడ్డి ఒక్కమాట అన్‌పార్లమెంటరీ మాట సభలో మాట్లాడలేదు. అన్నదీ ఒక్కటే మాట.. స్పీకర్ గారు మాకు అందరికీ తండ్రిలాంటి వారు.. మీరు మా అందరి తరఫున అక్కడ ఉన్నారు.. మా అందరి మా హక్కులు మీరే కాపాడాలని ఆక్రోషం వ్యక్తం చేశారు. ఎక్కడ కనీసం ఒక్కమాట కూడా స్పీకర్‌ను అగౌరవంగా, పొరపాటున అనలేదు. కానీ, అనని మాటను అన్నట్లుగా.. జరగని తప్పును జరిగినట్లుగా చిత్రీకరించి మా గౌరవ సభ్యుడిని ఈ సమావేశాలు ముగిసేంత వరకు సస్పెండ్ చేస్తున్నామని.. ఏకపక్షంగా, నియంతృత్వ పోకడలతో రాష్ట్ర ప్రభుత్వం ఐదుగంటలు సభను వాయిదా వేసింది.. ఢిల్లీలో ఉన్న రేవంత్‌రెడ్డి ఆదేశం మేరకు గొంతునొక్కారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వలేదు.. 'మాకు కనీసం అవకాశం ఇవ్వలేదు. ఉరిశిక్ష వేసేముందు కూడా ఖైదీలకు తమ వాదన చెప్పుకునేందుకు అవకాశం కల్పిస్తారు. కానీ, జగదీశ్‌రెడ్డికి తాను చేసిన తప్పేంది.. నేను మాట్లాడిన తప్పు ఏంటీ? అనే వివరణ అడిగేందుకు అవకాశం ఇవ్వలేదు. మా నాయకుడు, తెలంగాణ సాధకుడు కేసీఆర్ మాకు స్పష్టంగా అవకాశం ఇచ్చారు.

స్పీకర్ పెద్దవారు. ఆయన బాధపడి ఉంటే.. ఏం పర్వాలేదు విచారం వ్యక్తం చేయండని చెప్పారు. సభ సజావుగా జరిగేటట్టు సహకరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ మాటను స్పీకర్, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. మాకు మైక్ ఇవ్వండి.. మేం నిజంగానే మేం పొల్లు మాట మాట్లాడి ఉంటే.. టీవీ పెట్టి శాసనసభలో చూపెట్టండి.. సభ్యులందరికీ చూపించండి.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. ఇలాంటి ప్రతిష్టంభన ఏర్పడ్డప్పుడు.. మూడ్ ఆఫ్ ది హౌస్ తీసుకుంటారు, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటారు' అని తెలిపారు. మా గొంతు నొక్కారు.. 'అవసరమైతే అన్ని స్పీకర్ చాంబర్‌లో ఒక సమావేశం పెట్టి ప్రతిష్టంభన తొలగించేందుకు ప్రయత్నం చేస్తారు. ఒకవేళ ఏదైనా మాట దొర్లిందని మీరు భావిస్తే మా సభ్యులు హుందాగా ముందుకు వచ్చి విచారం వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మేం తప్పు చేయలేదు. ఒక్క పొల్లుమాట మాట్లాడలేదు. అయినా సరే.. స్పీకర్‌పై ఉండే గౌరవంతో.. ఆ పదవిపై ఉండే గౌరవంతో మేం అవసరమైతే విచారం వ్యక్తం చేసి.. సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామని స్పీకర్, మంత్రికి చెప్పాం. కానీ, చేయని తప్పుకు మొత్తం సెషన్ అంతా జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. హరీశ్‌రావు రిపీటెడ్‌గా అడుగుతున్నారు. మా పార్టీ తరఫున మా వాదన చెప్పనివ్వాలని.. చెప్పేది వినండి అన్నా వినకుండా.. కాంగ్రెస్ పార్టీ సభ్యులు నలుగైదుగురితో మాట్లాడించారు. వారు చెప్పిందే వేదమని.. చెప్పిందే సత్యం అన్నట్లు బుల్డోజ్ ధోరణితో.. నియంతృత్వ పోకడలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయం తీసుకొని మా సభ్యుడి గొంతునొక్కారు' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

# ఎడ్యుకేషన్ సిస్టం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుంది

**మొదటి పేజీ తరువాయి**

"ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అంటేనే విద్యార్థులు సంకోచిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. స్కూల్ బస్సుల సౌకర్యం, ల్యాబ్ సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగడం లేదు" అని అన్నారు. "విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం పెద్దల సభలో నుంచి మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని మంత్రి పేర్కొన్నారు. "కేరళ వంటి రాష్ట్రాల్లో అక్షరాస్యత శాతం అధికంగా ఉండటానికి అక్కడి మంచి విద్యా విధానం కారణం. మన రాష్ట్రంలో కూడా సరైన విధానాన్ని అమలు చేయాలి" అని సూచించారు.

"విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ కొన్ని సూచనలు చేశారు. మండలాలకు ప్రత్యేకంగా స్కూల్ బస్సుల వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు" అని మంత్రి తెలిపారు. "ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలూ కలిసికట్టుగా పనిచేయాలి. చిన్న పిల్లల చదువుకు రాజకీయాలకు సంబంధం ఉండకూడదు. బీజేపీ, బీఆర్ఎస్ వంటి పార్టీలకు అతీతంగా సమగ్ర విద్యా విధానం రూపొందించాలి" అని ఆయన స్పష్టం చేశారు.

"రాబోయే కాలంలో అందరి ఆమోదయోగ్యమైన ఒక సమగ్ర విద్యా విధానాన్ని తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "ఉపాధ్యాయ నియామకాలు పెరుగుతున్నా, జీతాలు పెరుగుతున్నా విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం" అని అన్నారు.

"గతంలో కరీంనగర్‌లో నాలుగు హైస్కూల్స్ ఉండేవి. ఇప్పుడు స్కూళ్ల సంఖ్య పెరిగింది, ఉపాధ్యాయుల సంఖ్య పెరిగింది, కానీ విద్యార్థుల సంఖ్య పెరగలేదు. ముఖ్యమంత్రి ఇటీవల రవీంద్ర భారతిలో చేసిన వ్యాఖ్యల ప్రకారం ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల మధ్య తేడాను పరిశీలించాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. "ప్రైమరీ విద్యనే విద్యార్థులకు బేస్. విద్యా వ్యవస్థ బలోపేతం అయితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని మంత్రి వ్యాఖ్యానించారు.

# అవసరమైతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతాం: హరీష్ రావు

స్పీకర్‌ను 'మీ' అని సంబోధించడం.. అవమానించడం ఎలా అవుతుంది? అని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అంటున్నారు. గురువారం అసెంబ్లీలో జరిగిన పరిణామాలు.. జగదీష్‌రెడ్డి అంశంపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను జగదీష్‌రెడ్డి అవమానించలేదు. సభ మీ ఒక్కరిది కాదు.. అందరిదీ అన్నారు. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధమేమీ కాదు. అదేం అన్‌పార్లమెంటరీ పదమూ కాదు. కాంగ్రెస్ పార్టీ డిఫెన్స్‌లో పడింది. స్పీకర్‌ను కలిసి రికార్డులు తీయాలని అడిగాం. పదిహేను నిమిషాలు ఎదురు చూసినా.. ఆయన వీడియో రికార్డులు చూపించలేదు. అసలు సభ ఎందుకు వాయిదా వేశారో కూడా తెలియదు. స్పీకర్ గనుక ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే.. అవిశ్వాసం పెట్టడానికైనా మేం సిద్ధం" అని హరీష్‌రావు అన్నారు.

సభలో సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ అంటే మాకు అపారమైన గౌరవం ఉంది. కానీ, కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలు విచిత్రంగా ఉన్నాయి అని అన్నారాయన.

మరోవైపు.. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్పీకర్ అందరికి సమానం.. అందరి తరఫున సభలో కూర్చున్నారని జగదీష్ రెడ్డి అన్నారు మరి నిన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను ఉద్దేశించి అసభ్యంగా మాట్లాడారు కదా. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.. అందుకే స్పీకర్ కుర్చీతో డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగింది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

# ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఎన్నిక

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికాంటి సత్యం, దాసోజు శ్రవణ్ నలుగురూ నల్గొండ జిల్లాకు చెందినవారే కావడం విశేషం. ఎమ్మెల్యేల సంఖ్యా బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి మూడు, మిత్రపక్షం సీపీఐకి ఒకటి, బీఆర్ఎస్ పార్టీకి ఒక ఎమ్మెల్సీ స్థానం దక్కింది.

అయితే.. ఎమ్మెల్సీలుగా ఎన్నికైన అద్దంకి దయాకర్, విజయశాంతి, దాసోజు శ్రవణ్ ముగ్గురూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వాళ్లే కావటం. ఈ ముగ్గురూ కూడా దీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి పదవులూ దక్కకపోవటం గమనార్హం. అయితే.. ఇందులో విజయశాంతి మాత్రం తెలంగాణ ఏర్పాటుకు ముందు సమైఖ్య రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. అది కూడా ఉపఎన్నికలో ఎన్నికవటం గమనార్హం.

అద్దంకి దయాకర్ మాత్రం ముందు నుంచీ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ.. తన గొంతును బలంగా వినిపిస్తున్నారు. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించగా.. పలు కారణాల వల్ల నిరాశ ఎదురైంది. అప్పటి నుంచీ పలు సందర్భాల్లో నిరాశే ఎదురవుతుండగా.. ఎట్టకేలకు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. మరోవైపు.. అద్దంకి దయాకర్ కూడా.. దీర్ఘకాలికంగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయా పార్టీలు మారినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అవకాశం రాలేదు. గత ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫార్సు చేసినప్పటికీ.. పదవీయోగం మాత్రం దక్కలేదు. కాగా.. ఇప్పుడు ఆయన కల నెరవేరింది.

# మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు.. తెలంగాణ విద్యాశాఖ ప్రకటన


తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొంది. పిల్లలకు 12.30గంటలకు మధ్యాహ్న భోజనం అందించి ఇంటికి పంపనున్నారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో ఆఖరి రోజైన ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌లు, జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు

# మంత్రి పదవి ఎప్పుడు వస్తుందనేది చెప్పలేను : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

'నాకు మంత్రి పదవి ఇస్తే పార్టీకి, ప్రజలకు లాభం. కానీ, మంత్రి పదవి ఎప్పుడు వస్తుందనేది చెప్పలేను' అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివిధ అంశాలపై స్పందించారు. "భువనగిరి ఎంపీ స్థానం కోసం నిద్రాహారాలు మాని గెలిపించా. స్పీకర్ కుర్చీని ఎవరూ ప్రశ్నించలేరు. జగదీశ్‌రెడ్డి స్పీకర్ ఛైర్‌ను ప్రశ్నించడం సరికాదు. అసెంబ్లీలో అతిగా ప్రవర్తించారు, స్పీకర్‌ను అవమానించినందుకే ఆయనపై చర్యలు తీసుకున్నారు. మేము ఎవరినీ లక్ష్యంగా చేసుకోం.. తప్పు చేస్తే వదిలిపెట్టం" అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

# వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా ప్రభుత్వం చర్యలు: మంత్రి లోకేశ్



ఏపీలోని వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది.

వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు.

# ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చాం.. ఈ సస్పెన్షన్ నన్ను భయపెట్టలేదు..

**మొదటి పేజీ తరువాయి**

స్పీకర్ అధికారాలేంటో తెలుసు..

'శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన. స్పీకర్ పెద్దమనిషిగా.. రెఫరీగా ఉంటారు కాబట్టి.. ఆయనను పదేపదే రిక్వెస్ట్ చేశాను. కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు 1.20గంటలు మాట్లాడారు. అప్పుడు మా సభ్యులు అభ్యంతరం తెలుపలేదు.. వారు సాఫీగా మాట్లాడుకున్నరు' అని తెలిపారు.

'ప్రభుత్వం బట్టలిప్పే మాటలున్నాయనే..

'స్పీకర్ నాకు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాట్లాడేందుకు కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చారు. నేను దానికి సంబంధించి రాత్రి జిల్లాలోని రైతులు, అన్నివర్గాల ప్రజలతోని మాట్లాడాను. వాళ్ల సమస్యలను ఎలా ప్రతిబింబించాలి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పొలాలు, అక్కడ రైతులు చెబుతున్న బాధలు.. వివిధ వర్గాల ప్రజలు ఎలా మోసపోయోమని చెబుతున్నరో.. వాటన్నింటిని శాసనసభలో మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. అందులో ఎక్కడా ఒక్క తప్పుమాట, పొరపాటు మాట.. స్పీకర్‌ను కించపరిచే మాట లేదు. ప్రభుత్వాన్ని నిలదీసే మాట ఉంది. ప్రభుత్వం బట్టలు విప్పే మాట ఉంది.. ఉండి తీరుతుంది ' అన్నారు.

ప్రభుత్వాన్ని నిలదీయడం మా బాధ్యత

'ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షంగా మా బాధ్యత. ప్రజలు ఇంకా ఆక్రోషంగా ఉన్నారు. ప్రజల భాష వింటే.. ఈ ముఖ్యమంత్రి, మంత్రులుగానీ పదవుల్లో ఒక్క నిమిషం ఉండకూడదు. బహుషా ఏ పరిపాలకుడు పడి తిట్లు పడుతున్నరు. అయినా సిగ్గు లేకుండా ఉంటున్నరు. సస్పెన్షన్ అనేది భయపెట్టించేది కాదు. ఇంతకంటే ఎక్కువ దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చినం. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి నియంత్రత్వాలను ఎదుర్కొని వచ్చినం. కేసీఆర్ నాయకత్వంలో రాటుదేలినం. ఇవేవీ మమ్మల్ని ఆపలేవు. మా గొంతు నొక్కలేవు. ఇంకా బలంగా గొంతును వినిపిస్తాం. ఒక శాసనసభలో ఆపినంత మాత్రానా.. ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఆపలేరు' అని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్ అంటే దక్షిణాది రాష్ట్రాలపై ప్రతికారమే: వైఎస్ షర్మిల..

**మొదటి పేజీ తరువాయి**

నియోజకవర్గాల పునర్విభజన పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రతికారం తీర్చుకోవాలని చూస్తోందంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ప్రభావం లేనందునే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. డీలిమిటేషన్‌పై బీజేపీ ఏకపక్షంగా వ్యవహరించకుండా అఖిలపక్షం ఏర్పాటు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ.. "పార్లమెంట్?లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిథ్యం తగ్గించే కుట్ర బీజేపీ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డన్న చెప్పిన మాటలు అక్షర సత్యం. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేయడం అంటే కుటుంబ నియంత్రణ పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేయడమే. 1971 తర్వాత సౌత్ కంటే ఉత్తర భారతదేశంలోనే అత్యధికంగా జనాభా పెరిగింది. ఒక్క ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుంటే 8 కోట్ల నుంచి 24 కోట్లకు జనాభా పెరిగింది.

పెరిగే స్థానాలు కలుపుకుంటే.. రెండు రాష్ట్రాల నుంచే ఏకంగా 222 ఎంపీలు లోక్ సభలో ప్రాతినిథ్యం వహించే అవకాశం ఉంది. ఇదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం పెరిగే సీట్ సంఖ్య 12 మాత్రమే. దక్షిణాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లు పదుల సంఖ్యలో ఉంటే, ఉత్తరాది రాష్ట్రాల్లో ఆ సంఖ్య వందలాదిగా ఉంటోంది.

డీలిమిటేషన్‌పై బీజేపీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా అఖిలపక్షం ఏర్పాటు చేయాలి. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించకపోవడం తగదు. దాటవేసే ధోరణి అవలభించడం అన్యాయం. బీజేపీతో కూటమి పొత్తులో ఉన్నారని మౌనం వహిస్తే.. చేతులు కాలాక ఏం పట్టుకున్నా ఉపయోగం లేదని గ్రహించాలి. డీలిమిటేషన్‌పై చంద్రబాబు వైఖరేంటో చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరుఫున డిమాండ్ చేస్తున్నామని" అన్నారు

# బీఆర్ఎస్, కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి..

**మొదటి పేజీ తరువాయి**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు.

మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు

# స్పీకర్‌ను అవమానపరిచేట్లు మాట్లాడడం సరికాదు




తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ, జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. గురువారం అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన మంత్రి ఉత్తమ్, ప్రజాస్వామ్యంలో స్పీకర్ పదవికి ప్రత్యేకమైన గౌరవం, అధికారాలు ఉంటాయని గుర్తు చేశారు. "ఒక సభ్యుడు స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం నేను ఎప్పుడూ చూడలేదు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. దీన్ని సాధారణంగా తీసుకోవడం తగదు," అని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారని, జగదీష్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన

### ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు



మోత్కూర్13మార్చ్(క్రాంతిన్యూస్)సూర్యపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిన ఘటనకు నిరసనగా మోత్కూరు పట్టణంలో బీఆర్ఎస్ మండల, మున్సిపల్ పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అసెంబ్లీలో ఉంచి, ప్రభుత్వ హామీలను అమలు చేయాలని కోరినందుకు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం నిరంకుశ చర్య. ఇది ప్రజాస్వామ్యానికి అవమానకరం, అని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్లు బయ్యని పిచ్చయ్య, రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేశ్, మాజీ ఎంపీటీసీ పానుగుళ్ళ విష్ణుమూర్తి, జంగ శ్రీను.దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాపింప చేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత


### మాజీ మంత్రి వనమా కొత్తగూడెంలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ,13 మార్చి (క్రాంతిన్యూస్ ): ఎమ్మెల్సీ శ్రీమతి కవిత జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింపచేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్సీ కవిత కి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వనమా. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బుఖ్య సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మెందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు

### రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం ,13 మార్చి (క్రాంతిన్యూస్ ): యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. ఈ జూమ్ సమీక్ష సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని మరియు అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయనికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికిగాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికల సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ కలెక్టర్ కు సూచించారు

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు



భద్రాద్రి కొత్తగూడెం ,13 మార్చి (క్రాంతిన్యూస్ ):చుంచుపల్లి మండలం ధన్ భాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న జయ ప్రకాష్ పాల్ 5వ తరగతి చదువుతున్న జయ ప్రశాంత్ పాల్ ఈనెల 1 వ 2 తేదీ హైదరాబాదులోని యూసఫ్ గూడా ఇండోర్ స్టేడియంలో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ టెక్నో వన్డో ఛాంపియన్షిప 2025 పోటీల్లో మాస్టర్ . జయ ప్రకాష్ పాల్ జూనియర్ అండర్ 14 ఇయర్స్ స్ప్రేర్ రింగ్ విభాగంలో కాంస్య పతాకం, మాస్టర్ జయ ప్రశాంత్ పాల్ సబ్ జూనియర్స్ అండర్ 12 ఇయర్స్ స్పైఫైరింగ్ విభాగంలో కాంస్య పతాకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిద్దరిని అభినందించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

## గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలు



టేకులపల్లి ,13 మార్చి (క్రాంతిన్యూస్ ):టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో ముందస్తుగా హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ హెూలీ వేడుకలలో నర్సరీ నుండి ఏడవ తరగతి విద్యార్థులు అందరూ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హెూలీ రంగులు పూసుకుని ఎంతో ఉత్సాహంగా హెూలీ పండుగను జరుపుకున్నారు పాఠశాల కరస్పాండెంట్ బోడ పూన్య నాయక్ మాట్లాడుతూ చదువుతోపాటు మన పండుగల సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకుండా పండగ యొక్క ఆవశ్యకతను తెలియజేసినారు ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ బోడ పూన్యా నాయక్ ,ప్రిన్సిపాల్ వడ్డుపల్లి బ్రహ్మచారి ,ఉపాధ్యాయులు గంగా ,స్వాతి, భవాని, సంజు ,లలిత ,ఆదిత్య ,సరస్వతి మరియు డాన్స్ మాస్టర్స్ రాజు,పండు ,పవన్ మరియు సుశీల మంగమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



రామగుండం,13 మార్చి (క్రాంతిన్యూస్ ):రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో జరుగుతున్న సిఎల్పీ సమావేశాల సందర్భంగా సీఎంను కలిసి పుష్పగుచ్చం అందించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అవసరమైన నిధుల గురించి సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్తులు స్థలాలను పరిరక్షించాలి

### ముగిసిన యస్ అండ్ పి సి 49 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం ,13 మార్చి (క్రాంతిన్యూస్ ):సింగరేణి కార్పొరేట్ యస్ అండ్ పి సి విభాగంలో నాలుగు రోజుల పాటు జరిగిన 49 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి హాజరై సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్& పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్& పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం 49వ బ్యాచ్ యస్ & పిసి సెక్యూరిటీ సిబ్బంది ట్రైనింగ్ అధికారి చేతుల మీదుగా జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులు వితరణ గావించారు. ఉత్తమ ట్రైనీ లుగా ఎంపిక కాబడిన ఏ. మల్లికార్జున్, బొటుకు శ్రీనివాసరావు కు బహుమతి ప్రదానం గావించారు.

ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, జి. భాస్కర్ రెడ్డి, జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం,13 మార్చి (క్రాంతిన్యూస్ ):తబితా ఆశ్రమంలో చదువు కుంటున్న అమ్మాయి శ్రీజ కు ఉన్నత విద్య కోసం ల్యాప్‌టాప్ అవసరం అని తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తబిత ఆశ్రమంలోని నిరుపేద శ్రీజకు ల్యాప్ టాప్ ను అందజేసి తన మానవత్వం చాటారు ల్యాప్ టాప్ అందజేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు తబిత ఆశ్రమంలోని నిరుపేద శ్రీజ మీ సహాయం ఏ జన్మలో నైనా మరువలేనిది అని కృతజ్ఞతలు తెలియజేశారు



# తిరుమల వెళ్లే భక్తులు వీళ్లతో జాగ్రత్తగా ఉండండి..

## -తిరుమల వెళ్లే భక్తులు జాగ్రత్తగా ఉండాలి
## -కొత్త స్కెచ్‌తో భక్తుల్ని మోసం చేస్తున్నారు
## -అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందిపడతారు



తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. అయితే కొండపై దర్శనం కోసం వచ్చిన భక్తుల్ని టార్గెట్ చేస్తున్నారు ఇద్దరు. ఒంటరిగా ఉండేవాళ్లు, వృద్ధ భక్తులకు మత్తుమందు ఇచ్చి దోచేస్తున్నారు.. ఈ క్రమంలో ఇద్దర్ని తిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది జనవరి 5న శ్రీవారి ఆలయ తూర్పు మాడవీధిలోని గ్యాలరీలో ఓ భక్తురాలు కూర్చుని ఉన్నారు. ఇంతలో ఓ వ్యక్తి, మహిళ ఆమె దగ్గరకు వెళ్లి మాటలు కలిపారు. ఆమెకు దర్శనం చేయిస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించారు.. మత్తు టాబ్లెట్లు ఇచ్చి ఆమె మెడలో తాళిబొట్టు చైన్, చెవి దిద్దులు ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత బాధితురాలు తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. వారు సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించారు.

సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించగా.. కొందరు అనుమానితుల వీడియోలు, ఫొటోలతో తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు. ఈ క్రమంలో భక్తురాలి దగ్గర బంగారం చోరీ చేసిన వారుతమిళనాడులోని విల్లుపురానికి చెందిన విజయ్‌కుమార్, అతని పిన్ని శారదగా తేలింది. తిరుమల పోలీసులు ప్రత్యేక నిఘాతో కాంచీపురంలో విజయకుమార్, శారదను అరెస్ట్ చేశారు. ఇద్దరు నిందితులు ఆలయాలకు వెళ్లే ఒంటరి వృద్ధ భక్తులను టార్గెట్ చేసుకుని చోరీలు చేస్తున్నారు.. వారితో మాటలు కలిపి ఆ తర్వాత ఆహారంలో నిద్ర మాత్రలు కలిపి ఇస్తున్నట్లు తేలింది. భక్తులు మత్తులోకి వెళ్లగానే వారి ఒంటిపై ఉండే బంగారు వస్తువులను దోచుకెళుతున్నట్లు తేలింది.

ఈ ఇద్దరిపై ఇప్పటికే తమిళనాడులో చాలా కేసులు ఉన్నట్లు తేలింది.. అంతేకాదు గతంలో వీరిద్దరు జైలు శిక్షలూ అనుభవించినట్టు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఈ దగ్గరి నుంచి 21 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.45 వేల డబ్బులు, 3 సెల్‌ఫోన్లు, 6 మత్తు మాత్రలు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని మూడు జిల్లాల పోలీసులు వీరి కోసం గాలిస్తున్న క్రమంలో తిరుమల పోలీసులకు దొరికిపోయారు. తిరుమలకు వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని.. అపరిచితుల మాటలు నమ్మొద్దని, ఎవరిపైనైనా అనుమానం ఉంటే వెంటనే విజిలెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఏపీలో మహిళలకు శుభవార్త..

## నెలకు రూ.1500 ఇస్తారు..
## మంత్రి కీలక ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. సూపర్ సిక్స్ సహా పలు పథకాల అమలుపై ఫోకస్ పెట్టింది. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాలను ఏప్రిల్, మే నెలల్లో అమలు చేస్తామని ప్రకటించింది.

మిగిలిన పథకాలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా కాస్త ఆలస్యం అవుతోందని.. పథకాలను అమలు చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. అయితే తాజాగా మరో పథకం అమలు అంశంపై తెరపైకి వచ్చింది. ఆడబిడ్డ నిధి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ ఆ ఆడబిడ్డ నిధి పథకంపై శాసనమండలిలో చర్చ జరిగింది. ఏపీలో మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం.. ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. 'రాష్ట్రంలో 18 – 60 ఏళ్ల మధ్యనున్న మహిళలకు నెలకి 1500 ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటి వరకూ ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో గుర్తించారా..ఎంత నిధులు అవసరం అవుతాయో లెక్కగట్టారా..మంత్రి వర్గ ఉపసంఘం కాని అధికారుల కమీటీగాని వేశారా.. దాదాపు కోటి మందికిపైగా లబ్ధిదారులు ఉన్నారు.. ఏడాదికి రూ.32000 వేల కోట్ల నిధులు అవసరం అవుతాయి' అంటూ సభలో ప్రస్తావించారు.

ఆడబిడ్డ నిధి పథకాన్ని కచ్చితంగా అమలు చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ' ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆడబిడ్డ నిధి పథకం అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఆడబిడ్డ నిధి బడ్జెట్ కోసం ప్రణాళికాబద్ధంగా వెళుతున్నాం.. ప్రభుత్వానికి కొంత సమయం కావాలి' అన్నారు మంత్రి. ఈ పథకాన్ని ఎలా అమలు చేయాలో కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థికసాయం పేరుతో మోసం చేసిందన్నారు. చేయూత పేరుతో కేవలం 24 లక్షలమందికి పరిమితం చేశారని.. నాలుగు విడతలుగా, మొదట సంవత్సరం అమలు చేయలేదన్నారు. వాలంటీర్ల ద్వారా సర్వే చేయించి వాళ్లకు కావాల్సిన వ్యక్తులకే సమాకూర్చే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఆడబిడ్డ నిధి పథకం కింద 18 – 60 ఏళ్ల మధ్యనున్న మహిళలకు ప్రతి నెల రూ. 1500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేందుకు ఈ పథకం అనుకూలంగా ఉంటుందని చంద్రబాబు తెలిపారు.. అందుకే ఈ పథకాన్ని తీసుకొస్తున్నామన్నారు.



# ఏపీలో పింఛన్ తీసుకునేవారికి గుడ్‌న్యూస్..

## ఆ రూల్ రద్దు , ఇక నో టెన్షన్.. కీలక ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్‌ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. శాసనమండలిలో రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల కోటాలో కూడా పింఛన్‌లు తగ్గించారని వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏవేవో కారణాలు చెప్పి పింఛన్‌లు తొలగిస్తున్నారని.. పేదలకు ఇచ్చే పింఛన్‌ల విషయంలో ఇలా ప్రతిది వెతికి మరీ చూడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులకు పని చేయొద్దని చెప్పారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అయితే పైకి 14వేల పింఛన్లు తగ్గించినట్లు చెబుతున్నా.. ప్రభుత్వం ఇచ్చి లెక్కల ప్రకారం రెండు లక్షలు పింఛన్లు తగ్గించినట్లు అర్థమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పింఛన్‌లు ఇచ్చారా లేదా.. గత ప్రభుత్వ హయాంలో 13 లక్షల కొత్త పింఛన్‌లు ఇచ్చినట్లు వారు తెలిపారు. అసలు పింఛన్ల తొలగింపు కోసం ఎలాంటి విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు ప్రశ్నించారు. దివ్యాంగుల విషయంలో కూడా నిబంధనలు పెట్టారన్నారు.

వైఎస్సార్‌సీపీ సభ్యులు పింఛన్ల విషయంలో అడిగిన ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. అసలు పింఛన్‌లు ఇవ్వడాన్ని ప్రారంభించింది ఎన్టీఆర్ అన్నారు. పింఛన్‌లను రూ.200 నుంచి రూ.వెయ్యి, ఆ తర్వాత రూ.2వేలు టీడీపీ ప్రభుత్వ హయాంలో పెంచారన్నారు. ఆ తర్వాత రూ.3వేల నుంచి రూ.4వేలకు తమ ప్రభుత్వమే పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13శాతం జనాభాకు పింఛన్ అందిస్తున్నామని.. '2019 నుంచి 2024 వరకూ గత ప్రభుత్వం 24 లక్షల పెన్షన్లు తగ్గించారు' అని వివరించారు.

'మేము 13 పాయింట్ల వెరిఫికేషన్ చేయడం లేదు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించామనేది అబద్ధం.. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షా ఎనభై వేల మంది చనిపోయారు. 14 వేల పెన్షన్లు తొలగించిన వారిలో శాశ్వత వలసదారులే ఎక్కువమంది ఉన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకి పింఛన్‌లు ఇచ్చారు.. హెల్త్ పెన్షన్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చు. కడప జిల్లాలో 3000పైగా దివ్యాంగుల పెన్షన్లున్నాయి.. కలెక్టర్ తనిఖీ చేస్తే కేవలం 1300 మంది మాత్రమే అర్హులని తేలింది' అని వివరించారు మంత్రి శ్రీనివాస్. ప్రధానంగా 13 పాయింట్ల వెరిఫికేషన్ చేయడం లేదని ప్రకటించి క్లారిటీ ఇచ్చారు.. ఇకపై 13 పాయింట్ల తనిఖీ గురించి టెన్షన్ అవసరం లేదు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ విధానాన్ని కూడా అమలు చేస్తోంది.. పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు ఆ తర్వాత నెల నుంచి పింఛన్ అందించే విధానాన్ని తీసుకొచ్చారు. అంతేకాదు పింఛన్ బదిలీకి కూడా అవకాశం కల్పించారు. ఇలా పింఛన్‌కు సంబంధించి కీలక మార్పులు చేశారు.

# చంద్రబాబుతో నాగం భేటీ


మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఏపీ సీఎం నారా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణలో భాగంగా గురువారం విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం హాజరయ్యారు. ఎట్టకేలకు ఉమ్మడి రాష్ట్రంలోని ఈ కేసులను కొట్టివేసింది. చాలాకాలం తర్వాత కలవడంతో నాగంను చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు.



# ఏపీలో ఐదుగురు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

అమరావతి : ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు 5 గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార పార్టీలో ఉన్న కూటమి పార్టీలకు చెందిన ఐదుగురు ఎన్నికయ్యారు. టీడీపీ తరుపున కావలి గ్రీష్మ, తిరుమల నాయుడు, బీద రవి చంద్ర, బీజేపీ నుంచి సోము వీర్రాజు , జనసేన పార్టీ నుంచి కొణిదెల నాగబాబుఎన్నికయ్యారు.

నిన్న , మొన్నటి వరకు ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ మొన్నటి ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలై కేవలం 175 సభ్యుల్లో 11 మాత్రమే ఎన్నికయ్యారు. దీంతో పోటీ చేసినా గెలుపొందే అవకాశాలు లేకపోవడంతో రంగంలోకి దిగలేదు. దీంతో 5 పోస్టులకు ఐదుగురు మాత్రమే కూటమి సభ్యులు నామినేషన్ వేయడంతో వారంతా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.




# శ్రీశైలంలో శాస్త్రోక్తంగా కామదహనం

శ్రీశైలం : ఫాల్గుణ శుద్ధ చతుర్దశిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం 6.30 గంటలకు ఆలయ ముందుభాగంలోని గంగాధర మండపం వద్ద కామదహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆలయంలో శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో మనోహర గుండం ఎదురుగా వేంచేబు చేయించి విశేషపూజలను నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహించబడింది. ఈ పల్లకీసేవలోనే ఉత్సవమూర్తులు గంగాధర మండపం వరకు తోడ్కొని వచ్చి శాస్త్రోక్తంగా పూజదికాలు జరిపించిన తరువాత సాంప్రదాయాన్ని అనుసరించి మన్మథ రూపాన్ని దహనం చేయడం జరిగింది.



కాగా మన్మథుడు శివతపోభంగం చేయగా, కోపించిన పరమేశ్వరుడు మన్మథుడిని ఫాల్గుణ శుద్ధ చతుర్దశి రోజే దహించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే కామదహనాన్ని నిర్వహించడం సాంప్రదాయమైనది. కామదహన కార్యక్రమాన్ని వీక్షించడం వలన శివకటాక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు కె. శివప్రసాద్ స్వామి, ఎం. పూర్ణానందఆరాధ్యులు, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# జాతరలో అరాచకం.. జుట్టు లాగి, తిడుతూ మహిళా ఎస్ఐపై దాడి..

## నిందితులకు రిమాండ్..



విజయనగరం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా ఎస్ఐ పట్ల ఆకతాయిలు దురుసుగా ప్రవర్తించారు. జుట్టు లాగుతూ, ఆమెపై దాడి చేశారు. విజయనగరం జిల్లా వేపాడ మండలం గుడివాడలో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. గుడివాడ గ్రామంలో మంగళవారం వేణుగోపాలస్వామి జాతర జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యక్రమంలో కొంతమంది యువకులు హంగామా సృష్టించారు. డ్యాన్స్ చేస్తున్న యువతులతో అసభ్యంగా ప్రవర్తించారు. మద్యం మత్తులో వేదికపై డ్యాన్స్ చేస్తున్న యువతులతో అసభ్యకరంగా వ్యవహరించారు. దీంతో అక్కడే విధుల్లో ఉన్న వల్లంపూడి ఎస్ఐ దేవి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే ఎస్ఐపై ఒక్కసారిగా రెచ్చిపోయి యువకులు.. ఎస్ఐ జుట్టు పట్టుకుని కొట్టారు.

దీంతో ఎస్ఐ ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన పరిస్థితి వచ్చింది. సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లి ఎస్ఐ దేవి తలదాచుకున్నారు. అయితే అక్కడి వరకూ వెంబడించిన దుండగులు అక్కడ కూడా బీభత్సం సృష్టించారు. మహిళా ఎస్ఐ మీద ఆకతాయిలు దాడి చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు కూడా సీరియస్ అయ్యారు. ఎస్.కోట గ్రామీణ సీఐతో పాటుగా, మరికొందరు ఎస్సైలు, కానిస్టేబుళ్లు గుడివాడ గ్రామానికి చేరుకున్నారు. గాయపడిన ఎస్ఐ దేవిని ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ ఫిర్యాదు ఆధారంగా వేణుగోపాలస్వామి జాతరలో రికార్డు చేసిన వీడియోలను పరిశీలించిన పోలీసులు.. తొమ్మిదిమందిని అరెస్టు చేశారు. గుడివాడ గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ఇక అరెస్ట్ చేసిన 9 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో జైలుకు తరలించనున్నారు.

### మహిళా ఎస్ఐపై దాడి.. హోం మంత్రి రియాక్షన్

మరోవైపు మహిళా ఎస్ఐపై ఆకతాయిల దాడి ఘటనపై ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన వంగలపూడి అనిత.. దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం మత్తులో వారు వ్యవహరించిన తీరు.. క్షమించరాని నేరమని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈ విషయమై విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో హోం మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. జాతర పేరుతో మహిళలపట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తే సహించేది లేదని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు.

# మైక్రోసాఫ్ట్‌తో ప్రభుత్వం ఒప్పందం.. 2 లక్షల మందికి లబ్ధి



ఏపీ యువతకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలకు సంబంధించి యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్‌తో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఏడాదిలో 2 లక్షల మందికి యువతకు ఏఐ, ఇతర టెక్నాలజీలపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలకు సంబంధించి నైపుణ్యాలను పెంపొందించటంతో పాటుగా.. ఐటీ ఆధారిత కంపెనీలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ఉద్దేశంగా అధికారులు తెలిపారు. ఏపీ ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఏడాది వ్యవధిలో 2 లక్షలమంది యువతకు మైక్రోసాఫ్ట్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనుంది. ఈ ట్రైనింగ్ ద్వారా కృత్రిమమేధ, ఇతర అధునాతన టెక్నాలజీలలో అంతర్జాతీయంగా వస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకుని, ఉద్యోగాలు పొందేందుకు వీలుకానుంది.

ఒప్పందం ప్రకారం 2 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చేలా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇవ్వనుంది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని 50 ఇంజినీరింగ్ కాలేజీల్లో పనిచేసే 500 మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనునున్నారు. ఈ కాలేజీల్లో చదివే 10వేల మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 30 ఐటీఐలలో 30 వేల మంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ట్రైనింగ్ ఇస్తారు. అలాగే యునిసెఫ్ భాగస్వామ్యంతో 40,000 మందికి, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సహకారంతో మరో 20 వేల మందికి కృత్రిమ మేధ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. మరోవైపు విద్యాసంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాఠాలను ప్రవేశపెట్టేందుకు అవసరమైన శిక్షణ, సర్టిఫికేషన్ మైక్రోసాఫ్ట్ అందిస్తుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

# హెూళీ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**రామప్ప చెరువు సందర్శన నిలిపివేత**

**వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్**

వెంకటాపూర్,13 మార్చి (క్రాంతిన్యూస్ ): హెూళీ వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెంకటాపూర్ ఎస్. ఐ జక్కుల సతీష్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండలంలోని పాలంపేట గ్రామ శివారులో గల రామప్ప చెరువు పరిసరాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ జక్కుల సతీష్ మాట్లాడారు. హెూళి పండుగను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నేరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల నివారణ లో భాగంగా రామప్ప చెరువు సందర్శన రెండు రోజులపాటు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు.



వేడుకలను పురస్కరించుకొని మండలం లో గట్టి బందోబస్త్ చర్యలు ఏర్పాటు చేయనునట్టు ఎస్. ఐ పేర్కొన్నారు. అతివేగం గా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. అదేవిదంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో ఈతలు కొట్టెందుకు ప్రజలు వెళ్లోద్దని సూచించారు. ముఖ్యంగా మండలం లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రజలు నడుచుకోవాలని కోరారు.

# తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మార్చి 15.16న శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట 29 సంవత్సరాల యాగ మహెూత్సవం





రామగుండం,13 మార్చి (క్రాంతిన్యూస్ ):ఆస్తిక, ధార్మిక, సాయి భక్త మహాశయులకు, షిర్డి సాయినాథుని ఆశీస్సులతో ..రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలొ భక్తుల, ధాతల సహయ,సహకారాలతో నిర్మితమైన, శ్రీ షిర్డి సాయినాథుని విగ్రహ ప్రాణప్రతిష్ట మహెూత్సవం జరిగి 29 సంవత్సరములైన సందర్భంగా షిర్డీ సాయిబాబా గుడి కమిటీ చైర్మన్ తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో

ఈ సారి ఈ నెల 15, 16, తేదిలలొ 29వ వార్షిక యాగమహెూత్సవాలు నిర్వహించబడును. 15వ తేది శనివారం రోజున

“దేవతా స్థాపనములు”,16వ తేది ఆదివారం రోజున 108 పుణ్య దంపతుల జంటలచే “ శ్రీ శివ సుబ్రహ్మణ్య స్వామి మహాయాగం” మహెూత్సవం” విశేష కార్యక్రమాలు వేద పండితులు, దైవాజ్ఞులు నిర్ణయించారు. సకల జనులకు మంచి జరుగాలనే “లోక కళ్యాణార్థం” చేపడుతున్నందున కుటుంబ సమేతంగా యావన్మంది భక్త జనులు హాజరై కన్నుల పండుగగా కొనసాగె ఈ వార్షిక యాగమహెూత్సవ విశేష కార్యక్రమాలను విజయవంతం చేసి శ్రీ సాయిబాబా కృపకు పాత్రులై, పవిత్రులై మీరు తరిస్తు, మమ్ముల తరింపజేయ ప్రార్థన..“నిత్యం శ్రీ షిర్డి సాయిబాబా మందిరమ రామగుండం(రైల్వే స్టేషన్)ను సందర్శించండి..“సాయినాధుని కృపకు పాత్రులవండి,“సాయి మందిరము అభివృద్ధికి సహకరించండి.

# ఘనంగా జాగృతి కవితక్క జన్మదిన వేడుకలు

**జిల్లా జాగృతి నాయకులు అంతటి రాము గౌడ్**

వెంకటాపూర్ ,13 మార్చి (క్రాంతిన్యూస్ ):ములుగు జిల్లా జాగృతి అధ్యక్షుడు డా. రవీందర్ ఆదేశానుసారం

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గారి జన్మదిన సందర్భంగా ములుగు జిల్లా జాగృతి నాయకులు అంతటి రాము ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.




అనంతరం లక్ష్మీదేవిపేట గ్రామంలోని 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఎక్జామ్ కిట్ అందించారు.

అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు గునిగంటి హరీష్, ముడిగె రాజ్ కుమార్,పోలం శ్రావణ్,మూడ్ తిరుపతి,బొల్లవేని రమేష్,జంగిలి శ్రీకాంత్,సాగర్,రాజు,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత కౌశిక హరి



రామగుండం,13 మార్చి (క్రాంతిన్యూస్ ): నిజాంబాద్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను స్థానిక అమ్మ పరివార్ ఆశ్రమంలో కౌశిక హరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కౌశిక హరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషిస్తూ బతుకమ్మ పండుగను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లి మహిళలను ఉద్యమంలో భాగస్వాములను చేసి తెలంగాణ ఉద్యమ నేత కేసిఆర్ కు మద్దతుగా నిలిచిన ఘన కీర్తి కవిత కు ఉందని అలాగే సింగరేణి కార్మికుల సమస్యల పైన పోరాటం చేస్తూ వారికి వెన్నుదన్నుగా నిలిచినటువంటి నాయకురాలు కల్వకుంట్ల కవిత ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని కౌశిక హరి అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి ఉద్యమకారుడు మాజీ కార్పొరేటర్ జెవి రాజు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, సమస్యాత్మక ప్రాంతాలను ఆకస్మికంగా అర్ధరాత్రి తనిఖీ చేసిన రామగుండం సి.పి అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్.డిఐజి



రామగుండం,13 మార్చి (క్రాంతిన్యూస్ ):గోదావరిఖని ప్రాంతం యందు, రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ వచ్చి నివసిస్తూ.. సింగరేణిలో ఆర్. ఎఫ్ . సి.ఎల్ లో, ఎన్టిపిసి, పవర్ ప్లాంట్ యందు పనిచేస్తూ జీవిస్తారు. ఇక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. కాబట్టి వారి యొక్క జీవనశైలి అనేది వేరువేరుగా ప్రత్యేకంగా కొనసాగుతూ ఉంటుంది. అంతేకాకుండా వేర్వేరు రాష్ట్రాలు ఒడిశా, బీహార్ ,ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, చతిస్గడ్, మధ్యప్రదేశ్, తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనులు చేస్తూ ఉంటారు.

ఇలాంటి ప్రదేశంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి రామగుండం సిటీ, సి పి, ఐ.పీ.ఎస్, డి.ఐ.జి రాత్రి సమయంలో.. సుమారు12 గంటల సమయంలో అర్ధరాత్రి సిబ్బందితో యుక్తంగా సంజయ్ గాంధీ నగర్, రైల్వే ట్రాక్, శివ%శీ%ఎల్పీ ఫైన్ లైన్ ఏరియా, సి ఎస్ పి ఏరియాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, చెక్ చేశారు. ఈ ప్రదేశాలలో బొగ్గును అక్రమంగా తీసుకోవడం, గంజాయిని సేవించడం, దొంగిలించడం, ఇనుప వస్తువులను సింగరేణి సంబంధించిన వాటిని దొంగిలించడం లాంటి చేస్తూ ఉంటారు. అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం, సి.పి డీసీపీ పెద్దపల్లి, గోదావరిఖని ఏసిపి ఆధ్వర్యంలో.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ ఉన్న ఆకతాయిలను చట్ట ప్రకారం శిక్షించడం కోసం, ఆకస్మిక చర్యలను చేపట్టారు దీనిలో సిపి రామగుండం సిపి డి ఐ జి ఐపీఎస్ కారులో స్వయంగా తిరిగి ఇక్కడ ప్రాంతాల గురించి అడిగి తెలుసుకుని, ఈ కార్యక్రమాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిపి రామగుండం తో పాటు, పెద్దపల్లి డి సి పి పి. కరుణాకర్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సిఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్ రవీందర్, లింగమూర్తి గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ ఐ లు మరియు సిబ్బంది డిస్టిక్ పార్టీ, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య.అభిమన్యు**

భద్రాద్రి కొత్తగూడెం ,13 మార్చి (క్రాంతిన్యూస్ ):భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య అభిమన్యు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో మరియు ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని , ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని. పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని , ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని , అలాగే జిల్లా కేంద్రంలో న్యాయ విద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్యశ్రీ , జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# శరీరంలో పెరిగిన కొలెస్ట్రాల్‌ని వీటిని తిని తగ్గించుకోండి



హెల్త్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):ఈ రోజుల్లో అధిక కొలెస్ట్రాల్ సమస్య సర్వసాధారణమైపోయింది. పెరిగిన కొలెస్ట్రాల్‌ని చాలా మంది సకాలంలో గుర్తించలేరు. దీని లక్షణాల్ని చాలా మంది ఆలస్యంగా గుర్తిస్తారు. దీని కారణంగా గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. సాధారణంగా కొలెస్ట్రాల్ రెండు రకాలు ఉంటుంది. ఒకటి చెడు కొలెస్ట్రాల్ (LDL), రెండు మంచి కొలెస్ట్రాల్ (HDL). మన శరీరంలో చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ఎక్కువైతేనే ప్రమాదం. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే.. గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు, హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

అందుకే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. జీవనశైలిలో మార్పులు, తినే ఆహారంపై దృష్టి పెట్టాలి. కొన్ని ఆహారాలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వేయించిన ఆహారాలు, జంక్ ఫుడ్, స్పైసీ ఫుడ్స్, సోడియం, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ప్రమాదం పెరుగుతుంది. కొన్ని కూరగాయలను తీసుకోవడం వల్ల సిరల్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ క్లీన్ అవుతుంది. అధిక కొలెస్ట్రాల్ బారి నుంచి కాపాడే ఆ కూరగాయలేంటో ఓ లుక్కేద్దాం.

పాలకూర

పాలకూర పోషకాలతో నిండి ఉన్న ఆకుకూర. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే ల్యూటిన్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ల్యూటిన్ ధమనుల గోడలపై కొలెస్ట్రాల్ నిక్షేపణను నిరోధిస్తుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా పాలకూరలో అధిక మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుందియ ఇది కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజూ పాలకూర తినడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిల్ని సమతుల్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

బ్రకోలి

బ్రకోలి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడే మరొక సూపర్ వెజిటేబుల్. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో పెరిగిన కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. అదనంగా, బ్రోకలీలో సల్ఫోరాఫేన్ సమ్మేళనం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిని ఉడికించి లేదా సలాడ్, సూప్, స్మూతీల్లో తీసుకోవచ్చు.

వెల్లుల్లి

వెల్లుల్లి ఆహార రుచిని పెంచడమే కాకుండా, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల LDL కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతో పాటు HDL కొలెస్ట్రాల్ పెరుగుతుంది. మీరు దీన్ని పచ్చిగా తినవచ్చు లేదంటే వంటల్లో కలిపి తినవచ్చు. కావాలంటే సూపులు, తేనెతో కలిపి కూడా తీసుకోవచ్చు.

క్యారెట్

క్యారెట్లలో బీటా కెరోటిన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్లలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుంది. అంతేకాకుండా శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ని తొలగించడంలో సాయపడుతుంది. అంతేకాకుండా క్యారెట్లలో పొటాషియం కూడా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో హెల్ప్ చేస్తుంది. క్యారెట్లను పచ్చిగా తినడం లేదా జ్యూస్ రూపంలో తాగడం వల్ల ఆరోగ్యానికి ఎక్కువ మేలు జరుగుతుంది.

బెండకాయ

బెండకాయ తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇందులో విటమిన్ కె, సి, ఫోలేట్, మెగ్నీషియం, విటమిన్ బి, మాంగనీస్ వంటి పోషకాలు శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. బెండకాయలో కాల్షియం, విటమిన్ కె ఎక్కువగా ఉంటాయి. లేడీఫింగర్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందులో ఉండే కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థలో కొలెస్ట్రాల్ శోషణను నిరోధించి శరీరం నుంచి దానిని తొలగిస్తుంది. బెండకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

# ఆడవాళ్లు ఎండు ద్రాక్షను నానబెట్టి తింటే ఇన్ని లాభాలా..?

హెల్త్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీటిని, ద్రాక్షతో కలిపి తీసుకోవడం ద్వారా వివిధ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోజుకు పరిమిత పరిమాణంలో అంటే రోజుకు 30-40 గ్రాముల ఎండు ద్రాక్ష (సుమారు 15-20 ఎండుద్రాక్షలు) తినడం ఎంతో మంచిదని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. వీటిని డైట్ లో చేర్చుకుంటే అనేక రకాల పోషకాలను శరీరానికి అందించినట్లే. ఈ పోషకాలు మనకు ఎంతగానో ఉపకరించడమే కాక ఎన్నో ప్రయోజనాలను కూడా అందిస్తాయి. సీజన్‌తో సంబంధం లేకుండా ఏదాది పొడుగునా లభించే ఎండు ద్రాక్షలో విటమిన్స్, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. అంతకుమించి ఎండు ద్రాక్షలు ఒక బెస్ట్ యాంటీ ఆక్సిడెంట్‌గా పని చేస్తాయి. వీటిని రోజూ తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు నయమవుతాయో తెలుసుకుందాం.



జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది

నానబెట్టిన ఎండుద్రాక్షల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. నీళ్లు తక్కువ తాగే అలవాటు ఉన్నవారిలో ఉబ్బరం, మలబద్ధకం మరియు అజీర్ణం వంటి జీర్ణ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ఎండుద్రాక్షలోని ఫైబర్ ప్రేగు కదలికలను నియంత్రించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి మరియు మొత్తం పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

ఎనర్జీ లెవల్స్ పెంచుతుంది..

ఎండుద్రాక్షలు గ్లూకోజ్ మరియు ఫ్రక్టోజ్‌తో సహా సహజ చక్కెరలతో నిండి ఉంటాయి, ఇవి త్వరిత శక్తిని పెంచుతాయి. ఎండుద్రాక్షలను నానబెట్టడం వల్ల అవి జీర్ణం కావడం మరియు గ్రహించడం సులభం అవుతుంది. ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల మీ రోజును ప్రారంభించడానికి మీకు శక్తి పెరుగుతుంది.

చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

నానబెట్టిన ఎండుద్రాక్షలలోని పాలీఫెనాల్స్ మరియు విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు చల్లని గాలి మరియు పొడి గాలి వంటి పర్యావరణ కారకాల వల్ల కలిగే చర్మ నష్టాన్ని ఎదుర్కోవడంలో సహాయపడతాయి.

ఆరోగ్యకరమైన జుట్టుకు..

ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జుట్టును పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఐరన్ లోపం వల్ల జుట్టు పల్చబడటానికి లేదా జుట్టు రాలడానికి దారితీస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

ఎముకల ఆరోగ్యానికి..

నానబెట్టిన ఎండుద్రాక్షలోని కాల్షియం, మెగ్నీషియం మరియు బోరాన్ కంటెంట్ ఎముకలు మరియు దంతాల బలోపేతంకు దోహదం చేస్తుంది. సూర్యరశ్మి లేదా పాల ఉత్పత్తులు తక్కువగా లభించే వారికి ఇది మంచి ఆప్షన్.

రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది

ఎండుద్రాక్షలో ఇనుము పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. శరీరం వెచ్చగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి సరైన రక్త ప్రసరణను నిర్వహించాల్సిన శీతాకాలంలో ఇది చాలా ముఖ్యం. నానబెట్టిన ఎండుద్రాక్ష రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, శరీరాన్ని బాగా పోషించడానికి మరియు అన్ని అవయవాలు ఉత్తమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. మెరుగైన ప్రసరణ కూడా శీతాకాలంలో ఒక సాధారణ సమస్య అయిన జలుబు అవయవాలను నివారించడంలో సహాయపడుతుంది

# హెర్బల్ టీతో హెల్త్ బెనిఫిట్స్



హెల్త్‌న్యూస్,13 మార్చి(క్రాంతిన్యూస్ ):గ్రీన్ టీ, బ్లాక్ టీ, సాంప్రదాయ టీల లోని కొన్ని రకాలు. హెర్బల్ టీలు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులతో రుచిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును నియంత్రించే మందార టీలో యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. జలుబు, జ్వరం, గొంతునొప్పి, తలనొప్పితో బాధపడేవారు అల్లం టీ తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.పసుపు టీ తాగితే అందులోని కుర్కుమిన్ అనే పదార్థంలో యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.దీర్ఘకాలిక వ్యాధులను నివారించడం, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేయడంలో బాదం టీ బాగా పనిచేస్తుంది.మునగ ఆకుల టీ తాగితే బరువు తగ్గించుకోవచ్చు, రక్తపోటును, రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో పెడుతుంది.మల్లెపూల టీ తాగితే రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుతుంది.లెమన్‌గ్రాస్ టీ తాగడం వల్ల దగ్గు, జలుబు, జ్వరంతో పాటు తలనొప్పి, కండరాల నొప్పులు, కడుపు నొప్పి తగ్గుతాయి. దాల్చిన చెక్క టీ తాగితే శరీరంలోని వ్యర్థాలను తొలగించి శరీరాన్ని పరిశుభ్రం చేస్తుంది.గ్రీన్ టీ అధిక రక్తపోటును, కాంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ వంటి గుండె సంబంధిత వ్యాధులను రాకుండా ఆపుతుంది.జామ ఆకుల టీని తాగితే శ్వాస సంబంధ సమస్యలు తగ్గుతాయి. జలుబూ, దగ్గూ నెమ్మదిస్తాయి.

# వేసవిలో సబ్జా వాటర్ ఆరోగ్య ప్రయోజనాలు

హెల్త్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):సబ్జా గింజలు. ఈ సబ్జా గింజలు వేసవిలో ప్రయోజనకరంగా ఉంటాయి, ఎందుకంటే వాటికి చల్లబరిచే గుణాలు ఉంటాయి. అవి శరీర వేడిని తగ్గించడానికి మరియు కడుపును ఉపశమనం చేయడానికి సహాయపడతాయి. ఆయుర్వేద ఔషధాలలో ఈ గింజలు కీలకం. వీటిని తీసుకుంటుంటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు చాలా వున్నాయి. సబ్జా గింజలు తీసుకుంటే అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, ఒత్తిడి, టైప్ 2 మధుమేహం నుండి ఉపశమనాన్ని అందిస్తాయి.సబ్జా గింజల మిల్క్ షేక్ తాగితే చాలాసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది.సబ్జా విత్తనాల్లో మల్టీవిటమిన్‌లతో పాటు క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ వంటి పోషకాలు ఉంటాయి. సబ్జాల్లో వున్న ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ శరీరంలో కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.సబ్జా గింజలను తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది, ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులకు మంచిది.



సబ్జా గింజలు శరీరాన్ని సహజంగా డిటాక్స్ చేయడంతో జీర్ణ వాహిక నుండి గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడుతుంది.అసిడిటీ- గుండెల్లో మంట చికిత్సలో సబ్జా గింజలు శరీరంలో హెచ్‌సిఎల్ యొక్క అమ్ల ప్రభావాన్ని తటస్థీకరిస్తుంది.నీటిలో నానబెట్టిన సబ్జా విత్తనాలను తింటే కడుపులో మంట నుండి ఉపశమనం లభిస్తుంది.

మన క్రాంతి KR TV
శుక్రవారం 14 మార్చి 2025

# క్రీడలు

epaper.krtvnews.com

## రెండో సీడ్ జోడీకి యూకీ బాంబ్రీ ద్వయం షాక్



స్పోర్ట్స్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):తన కెరీర్‌లో ఆడుతున్న తొలి మాస్టర్స్ సిరీస్ టెన్నిస్ టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ జోరు కొనసాగుతోంది. ఇండియన్ వెల్స్ మాస్టర్స్-1000 సిరీస్ టోర్నీలో యూకీ బాంబ్రీ (భారత్)-ఆంద్రీ గొరాన్సన్ (స్వీడన్) ద్వయం క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో యూకీ-గొరాన్సన్ జంట 6-2, 5-7, 10-5తో 'సూపర్ టైబ్రేక్'లో రెండో సీడ్, ప్రపంచ మూడో, నాలుగో ర్యాంకుల్లో ఉన్న హెన్రీ ప్యాటెన్ (బ్రిటన్)-హెలియోవారా (ఫిన్‌లాండ్)లను బోల్తా కొట్టించింది.

85 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-గొరాన్సన్ ఒక ఏస్ సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. వాస్తవానికి ఈ టోర్నీలో తమ ర్యాంకింగ్ ప్రకారం యూకీ-గొరాన్సన్‌లకు క్వాలిఫయింగ్‌తోపాటు మెయిన్ 'డ్రా'లోనూ చోటు దక్కలేదు.

అయితే మెయిన్ 'డ్రా'లో ఉన్న మార్కోస్ గిరోన్-లెర్నర్ టియెన్ (అమెరికా) చివరి నిమిషంలో వైదొలగడంతో 'రిజర్వ్' పూల్‌లో ఉన్న యూకీ-గొరాన్సన్‌లకు ఈ టోర్నీలో ఆడే అవకాశం లభించింది. క్వార్టర్ ఫైనల్ చేరడంతో యూకీ బాంబ్రీ - గొరాన్సన్‌లకు 65 వేల డాలర్ల (రూ. 56 లక్షల 67 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 180 ర్యాంకింగ్ పాయింట్లు ఖరారయ్యాయి.

## టీమిండియా ఆడకుంటే రూ. 45 కోట్ల నష్టం!

స్పోర్ట్స్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా ఎదురులేని విజయాలతో దూసుకుపోతోంది. గత మూడు ఐసీసీ ఈవెంట్లలో 24 మ్యాచ్‌లకు గానూ 23 విజయాలు సాధించడం భారత జట్టు నిలకడైన ప్రదర్శనకు నిదర్శనం. వన్డే వరల్డ్‌కప్-2023 లో రన్నరప్‌గా నిలిచిన రోహిత్ సేన.. టీ20 ప్రపంచకప్-2024 లో ఆఖరి వరకు అజేయంగా నిలిచి ట్రోఫీని ముద్దాడింది.



టెస్టుల్లో మాత్రం ఘోర పరాభావాలు

ఇక తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లోనూ ఇదే ఫలితాన్ని పునరావృతం చేసింది. దుబాయ్ వేదికగా ఈ వన్డే టోర్నమెంట్లో వరుసగా ఐదు విజయాలతో విజేతగా అవతరించింది. అయితే, టెస్టుల్లో మాత్రం రోహిత్ సేనకు గతేడాది నుంచి ఘోర పరాభావాలు ఎదురవుతున్నాయి.

వరుసగా రెండుసార్లు ఫైనల్‌కు.. ఈసారి మాత్రం

ముఖ్యంగా సొంతగడ్డపై చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా.. విదేశీ జట్టు(న్యూజిలాండ్) చేతిలో వైట్‌వాష్‌కు గురికావడం.. ఆస్ట్రేలియా పర్యటనలో 3-1తో ఓడిపోవడం విమర్శలకు దారితీసింది. ఈ రెండు పరాజయాల కారణంగా టీమిండియా ఈసారి ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

ఈ మెగా ఈవెంట్‌ను ఐసీసీ 2019లో మొదలుపెట్టగా తొలి రెండు సీజన్ల(2019-2021, 2021-2023)లో భారత్ టైటిల్ పోరుకు అర్హత సాధించింది. అయితే, ఆ రెండు సందర్భాల్లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు ట్రోఫీని చేజార్చుకుంది. ఇక .. తాజా ఎడిషన్(2023-25)లో కనీసం ఫైనల్ కూడా చేరలేకపోయింది.

ఆసీస్ వర్సెస్ ప్రొటిస్

ఈసారి డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ఆస్ట్రేలియా మరోసారి తుదిపోరుకు అర్హత సాధించగా.. సౌతాఫ్రికా తొలిసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరింది. జూన్‌లో లార్డ్స్ మైదానంలో జరిగే ఫైనల్లో ఇరుజట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి.

సుమారు రూ.45 కోట్లు నష్టం

అయితే భారత్ ఫైనల్లో లేకపోవడం మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తున్న మెరిలిబోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ)పై ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపనుంది. ఎంసీసీ ఏకంగా 40 లక్షల పౌండ్లు (సుమారు రూ.45 కోట్లు) నష్టపోనుందని సమాచారం. భారత్ ఫైనల్ చేరుకుంటుందనే గట్టి నమ్మకంతో ఎంసీసీ మ్యాచ్ టికెట్ రేట్లను భారీగా పెంచగా.. ఇప్పుడు వాటిని తగ్గించాల్సి వస్తోంది. దాంతో పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోనుంది.

స్వదేశంలో న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు వరకు కూడా భారత్ సునాయాసంగా ఫైనల్ చేరుతుందని అంతా భావించారు. కివీస్ చేతిలో 0%-%3తో ఓటమితో అంతా మారిపోయి రేసులో టీమిండియా వెనుకబడిపోయింది. భారత్ ఫైనల్ చేరే అవకాశం ఉన్న సమయంలో పెట్టిన గరిష్ట టికెట్ ధరకంటే కనీసం 50 పౌండ్లు తగ్గించి అమ్మాల్సి వస్తోంది.

ఇదంతా కూడా ఎంసీసీ ఆదాయానికి గండి కొడుతోంది. గత ఏడాది లార్డ్స్‌లో ఇంగ్లండ్, శ్రీలంక మధ్య జరిగిన టెస్టుకు టికెట్ రేట్ భారీగా ఉండటంతో కేవలం 9 వేల మంది హాజరయ్యారు. దాంతో ఎంసీసీపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం కాస్త అందుబాటులో ఉంటే టికెట్లను ఉంచాల్సి వస్తోంది.

## నేను అక్కడుంటే.. హ్యాట్రిక్ కొడదామని అనుకున్నా: ఛతేశ్వర్ పుజారా



స్పోర్ట్స్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్ ముగిశాక టీమ్ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో ఎడిషన్‌లో భాగంగా తొలి టెస్టు సిరీస్‌ను ఆడనుంది. ఈ క్రమంలో భారత సీనియర్ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా మళ్లీ జట్టులోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పుజారా కీలక వ్యాఖ్యలు చేశాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు చేదు అనుభవం ఎదురైన సంగతి తెలిసిందే. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని కోల్పోవడమే కాకుండా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోవడంలోనూ దారుణంగా విఫలమైంది. ఒకవేళ తాను జట్టులో ఉండుంటే హ్యాట్రిక్ కొట్టాలని భావించినట్లు పుజారా వెల్లడించాడు.

"క్రికెటర్‌గా జాతీయ జట్టు కోసం ఆడాలనుకోవడం సహజమే. అందుకోసం ఏం చేయడానికైనా సిద్ధమే. జట్టుకు నా అవసరం ఉందనుకుంటే.. తప్పకుండా నేను సిద్ధంగా ఉంటా. దేశవాళీ క్రికెట్ ఆడటం వల్ల ఫామ్, ఫిట్‌నెస్ పెంచుకున్నా. గత కొన్నేళ్లుగా కౌంటీ క్రికెట్ కూడా ఆడుతున్నా. డొమిస్టిక్‌లో భారీగానే పరుగులు చేశా. అవకాశం ఇస్తే.. రెండు చేతులతో ఛాన్స్‌ను అందుకోవడానికి సిద్ధంగా ఉన్నా. ఎప్పుడు బరిలోకి దిగినా సత్తా చాటేందుకు ప్రయత్నిస్తా. జట్టు విజయం కోసం చివరి వరకూ పోరాడతా" అని పుజారా వ్యాఖ్యానించాడు.

నాకు నమ్మకం ఉంది..

ఛతేశ్వర్ పుజారా చివరిగా భారత్ తరఫున ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్‌లో ఆడాడు. ఆ తర్వాత జట్టులోకి రాలేకపోయాడు. గత బోర్డర్ - గావస్కర్ ట్రోఫీకి ఎంపిక కాలేదు. ఒకవేళ తాను సెలెక్ట్ అయి ఉంటే తప్పకుండా భారత్ హ్యాట్రిక్ కొట్టి ఉండేదేమోనని పుజారా తెలిపాడు. " ఆ విషయంలో ఆత్మవిశ్వాసంతో ఉన్నా. ఒకవేళ నేను ఆసీస్ పర్యటనకు ఎంపికై ఉంటే తప్పకుండా మనం హ్యాట్రిక్ కొట్టేవాళ్లమని భావిస్తున్నా. ఇక నుంచి టీమ్ఇండియా నాలుగో సీజన్ కోసం సిద్ధం కావాల్సి ఉంది. ఇంగ్లాండ్‌ను వారి దేశంలో ఎదుర్కోవడం కష్టమే. కానీ, భారత్ విజేతగా నిలుస్తుందని భావిస్తున్నా. టీమ్ఇండియాతో పోలిస్తే ఇంగ్లాండ్ కాస్త బలహీనంగానే ఉంది. అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ లేకపోవడంతో వారి బౌలింగ్ లైనప్ గొప్పగా ఏమీ లేదు" అని పుజారా వెల్లడించాడు.

## వాకింగ్ బూట్‌తో రాహుల్ ద్రావిడ్

స్పోర్ట్స్ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ యేటి ఐపీఎల్ సీజన్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో.. అతను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. అయితే ఎడమ కాలుకు .. మెడికల్ వాకింగ్ బూట్ వేసుకుని అతను గ్రౌండ్‌కు వచ్చాడు. జైపూర్‌లో జరుగుతున్న ట్రైనింగ్ క్యాంపుకు.. వాకింగ్ బూట్‌తోనే వచ్చాడు. వారం క్రితం బెంగుళూరులో క్లబ్ క్రికెట్ ఆడుతున్న సమయంలో రాహుల్ ద్రావిడ్ గాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ రాహుల్ ద్రావిడ్‌కు చెందిన వీడియోను పోస్టు చేసింది. ద్రావిడ్ త్వరగా కోలుకుంటున్నట్లు ఆ పోస్టులో చెప్పారు.



ఎడమ కాలుకు వాకింగ్ బూట్ ఉన్నా.. ద్రావిడ్ మాత్రం చురుకుగా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఆ జట్టు క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేశడు. కొందరు ఆటగాళ్లతో డిస్కషన్ చేశాడు. రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్‌తో ముచ్చటించాడు. బుధవారం జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించాడు ద్రావిడ్. సోషల్ మీడియా యూజర్లు ద్రావిడ్ కమిట్‌మెంట్‌ను మెచ్చుకున్నారు.

టీమిండియా మాజీ క్రికెటర్, హెచ్ కోచ్ ద్రావిడ్.. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన కేఎస్సీఏ గ్రూప్ 1 విజిన్ లీగ్ మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతని కుమారుడు అన్వయ్‌తో కలిసి అతను ఫీల్డ్‌లోకి దిగాడు. విజయ క్రికెట్ క్లబ్ తరపున అతను 50 ఓవర్ల మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ద్రావిడ్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. 8 బంతుల్లో 10 రన్స్ చేశాడు. ద్రావిడ్, అన్వయ్ అయిదో వికెట్‌కు 17 రన్స్ జోడించారు. ఆ తర్వాత మరో సారి రెండవ మ్యాచ్ ఆడుతున్న సమయంలో ద్రావిడ్ గాయపడ్డాడు. కుమారుడు అన్వయ్‌తో కలిసి క్రీజ్‌లో ఉన్నప్పుడే ద్రావిడ్ కాలికి గాయమైంది.



## కావాలని అలాంటి సీన్లు ఇరికించొద్దు!

మూవీ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్): కథను ముందుకు తీసుకెళ్లడానికి బోల్డ్ సన్నివేశాలు ముఖ్యం కాదనేది తన అభిప్రాయమని అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక కరీనా కపూర్. మూడు దశాబ్దాలుగా ఎన్నో విజయవంతమైన సినిమాలతో చిత్రసీమను ఏలుతున్న కథానాయికీమె. గతేడాది 'క్రూ', 'సింగమ్ అగైన్' సినిమాలతో ప్రేక్షకుల్ని పలకరించిన కరీనా.. తెరపై బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి తనకి సౌకర్యంగా ఉండదని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. "మన సినీరంగంలో చాలా మంది నటీమణులు బోల్డ్ కంటెంట్ ఉన్న చిత్రాల్ని అంగీకరించడానికి ఆలోచిస్తుంటారు. ఎందుకంటే తెరపై అలా చేయడం నాకు కూడా సౌకర్యంగా ఉండకపోవచ్చు. నిజానికి నేను ఎప్పుడూ అలాంటి పాత్రల్లో నటించలేదు. సినిమాకు కచ్చితంగా సన్నిహితంగా ఉండే సన్నివేశాలు అవసరమనుకుంటేనే పెట్టాలి తప్పా.. ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేయడానికి కావాలని వీటిని ఇరికించొద్దు. పాశ్చాత్య దేశాల్లో ఎక్కువ చిత్రాలు మహిళల చుట్టూ.. ఇంటెన్స్ సన్నివేశాల చుట్టూ తిరుగుతుంటాయి. కానీ మన దేశంలో సంస్కృతి, సంప్రదాయాలకు విలువలెక్కువ. అందుకే భారతీయ చిత్రపరిశ్రమ అలాంటి సన్నివేశాలను కూడా తెరపై సంప్రదాయంగా చూపించడానికే ఆసక్తి చూపిస్తుంటుంద"ని చెప్పుకొచ్చింది కరీనా.

## ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ

మూవీ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్): పైకి కనిపించేంత అందంగా సినిమా తారల జీవితాలుండవు అనేది దగ్గరగా చూసిన వారికే తెలుస్తుంది. ఒక్కసారి సినిమాకు సైన్ చేశాక.. పారితోషికం అందుకున్నాక.. ఇక ఆ సినిమాకోసం ఎంతైనా కష్టపడాల్సిందే. పాత్రలో ప్రాణం పోసేందుకు ఎంతకైనా తెగించాల్సిందే. అందులో హీరోయిన్లేం మినహాయింపు కాదు. గర్భం దాల్చి కూడా యాక్షన్ సన్నివేశాల్లో నటించిన కథానాయికలు ఉన్నారు. అందుకు ఉదాహరణే దీపికా పదుకొణ్, అలియాభట్. నిండు గర్భంతో సినిమా ప్రమోషన్స్‌కు కూడా వారు హాజరైన విషయం తెలిసిందే. ప్రస్తుతం వారినే అనుసరిస్తున్నది మరో బాలీవుడ్ భామ కియారా అద్వానీ. ప్రస్తుతం కైరా గర్భవతి. కానీ విశ్రాంతి తీసుకునే పరిస్థితి లేదు. ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.



అందులో ఒకటి 'వార్ 2' కాగా, రెండోది కన్నడ సినిమా 'టాక్సిక్'. రెండూ భారీ మాస్ సినిమాలే. రెండింటిలో ఆమె యాక్షన్ సీన్స్‌లో నటించాల్సివుంది. ఈ రెండు సినిమాల్లోని తన పార్ట్‌ని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా ప్రస్తుతం ఆమెపై ఉంది. అందుకే.. గర్భం దాల్చి కూడా షూటింగుల్లో పాల్గొంటున్నది కియారా. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ 'ఇది చాలా సెన్సిటీవ్ ఇష్యూ. కానీ తప్పదు. నా ఒక్కదాని కోసం సినిమా ఆగదు కదా. ఇది కోట్లతో ముడిపడ్డ విషయం. అందుకే షూటింగ్ చేస్తున్నా. కానీ నా నిర్మాతలు నన్ను పసిపాపలా చూసుకుంటున్నారు. యాక్షన్ సీన్స్‌లో కూడా నాకు ఇబ్బంది లేకుండా ప్లాన్ చేస్తున్నారు. సెట్‌లో ఓ డాక్టర్.. ఓ అంబులెన్స్.. ఎమర్జెన్సీ చికిత్సకు అవసరమైన సరంజామా.. ఇవన్నీ నాకోసం ఏర్పాటు చేశారు. అందుకే భయం లేకుండా షూటింగ్‌లో పాల్గొంటున్నా. ఈ విషయంలో నా నిర్మాతలకు థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నా..' అంటూ ఆనందం వెలిబుచ్చారు కియారా అద్వానీ.

## ఓటీటీలోకి బ్రహ్మా ఆనందం.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

మూవీ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ): కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'బ్రహ్మా ఆనందం' . ఈ సినిమాకు ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహించగా.. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటించాడు. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు బ్రహ్మానందం, రాజా గౌతమ్ నటనకు ప్రశంసలు అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంద. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ చిత్రం మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నిర్వహాకులు ప్రకటించారు.



## అప్పుడే టీజర్ ఎప్పుడో తెలిసేది!

మూవీ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ) : కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా... ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి, సోహైల్‌ఖాన్, సయీ మంజ్రేకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. త్వరలోనే టీజర్‌ని విడుదల చేయనున్నారు. ఈ నెల 14న విడుదలయ్యే ప్రీటీజర్‌తో అసలు టీజర్ ఎప్పుడనేది తెలుస్తుంది. "యాక్షన్ ప్రధానంగా సాగే కుటుంబ కథా చిత్రమిది. కల్యాణ్‌రామ్, విజయశాంతి శక్తిమంతమైన పాత్రల్లో కనిపిస్తారు. ఆ ఇద్దరి పాత్రల మధ్య సన్నివేశాలు, సంఘర్షణ చిత్రానికి ప్రధానబలం. టాకీభాగం చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే విడుదల తేదీని కూడా ప్రకటిస్తామ"ని సినీ వర్గాలు తెలిపాయి. శ్రీకాంత్, పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీశ్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: రామ్‌ప్రసాద్, కూర్పు: తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే: శ్రీకాంత్ విస్సా, కళ: బ్రహ్మ కడలి.



## మాటల మర్మం ఏమిటో?

మూవీ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):అచ్చ తెలుగందం శ్రీలీల బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తూ కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా దీపావళికి విడుదల కానుంది. అయితే అరంగేట్రం చిత్రంతోనే ఈ భామ బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. ఇటీవల కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా 'ఐఫా' వేడుకల్లో కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన వ్యాఖ్యలు డేటింగ్ వార్తలు నిజమనే భావన కలిగించేలా ఉన్నాయి.

'ఐఫా' వేడుకలో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ 'మీకు కాబోయే కోడలు ఎలా ఉండాలనుంటున్నారు' అని ప్రశ్నించారు. ఓ మంచి డాక్టర్ మా ఇంటి కోడలిగా రావాలన్నది మా అందరి అభిమతం అంటూ కార్తీర్ ఆర్యన్ తల్లి సమాధానమిచ్చింది. శ్రీలీల మెడిసిన్ చదివిన విషయం తెలిసిందే. దీంతో ఆమెను ఉద్దేశించే కార్తీక్ ఆర్యన్ తల్లి ఆ వ్యాఖ్యలు చేసిందని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఆ మాటల వెనక మర్మమేమిటో తెలియాలంటే తారలిద్దరిలో ఎవరో ఎవరో స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు.



## కోర్ట్' హిట్.. తన సినిమా సేఫ్ అంటూ 'హిట్ 3' దర్శకుడు ఆసక్తికర పోస్ట్

మూవీ న్యూస్ ,13 మార్చి(క్రాంతిన్యూస్ ):తాను నిర్మాతగా వ్యవహరించిన 'కోర్ట్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన విషయం తెలిసిందే. 'కోర్ట్' నచ్చకపోతే తన అప్‌కమింగ్ మూవీ 'హిట్ 3' చూడొద్దని బహిరంగంగా చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలను ఉద్దేశించి 'హిట్ 3' దర్శకుడు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్‌జగదీశ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కోర్ట్'. మార్చి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా దీని పెయిడ్ ప్రీమియర్స్ ప్రదర్శించగా ఇది మంచి ప్రేక్షకాదరణతో హిట్ టాక్ సొంతం చేసుకుంది. దీంతో తన సినిమా సేఫ్ అంటూ శైలేశ్ కొలను పోస్ట్ పెట్టారు.

"నా సినిమా సేఫ్ (హిట్ 3). 'కోర్ట్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలు ఉన్నాయి. ఇది కచ్చితంగా అందరికీ నచ్చుతుంది. అందరూ చూడాల్సిన చిత్రమిది. మూవీ యూనిట్‌కు నా అభినందనలు. ప్రియదర్శి.. నువ్వు మరో విజయం సాధించావు. ఇక నా 'హిట్ 3' ఎడిట్ రూమ్‌కు వెళ్లాలి. అందరూ కోర్ట్ సినిమా చూడండి" అని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌కు 'మిర్చి'లో ప్రభాస్ పోస్టర్‌ను జోడించారు. మిర్చిలో ప్రభాస్ 'నా ఫ్యామిలీ సేఫ్' అని డైలాగు చెప్పే ఇమేజ్‌లను శైలేశ్ కొలను పంచుకున్నారు. అంటే 'కోర్ట్'కు హిట్ టాక్ వచ్చింది కాబట్టి 'హిట్ 3' సినిమా సేఫ్ అని తన పోస్ట్‌తో వివరించారు.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com